SRI DURGA MALLESWARA

# SIDDHARTHA MAHILA KALASALA

An Autonomous College in the Jurisdiction of Krishna University
A College with Potential for Excellence
Sponsors: SIDDHARTHA ACADEMY OF GENERAL AND TECHNICAL EDUCATION

## DEPARTMENT OF BOTANY & ECOCLUB

Name of the Event: Seed Ball Making Activity

**Date** : 17-08-2026

Total number of students participated :200

### Brief Report:

The Department of Botany & EcoClub, Sri Durga Malleswara Siddhartha Mahila Kalasala, organized a Hands-on Training Programme on Seed Ball Making on 17 August 2026 at 1:30 p.m. in the Botany Laboratory, as an IQAC initiative in association with **One Earth – One Life.**

The programme aimed to create awareness among students about environmental conservation, biodiversity and sustainable practices. Students actively participated in preparing seed balls using natural materials and gained practical knowledge through hands-on learning.

The activity encouraged teamwork, environmental responsibility and interest in green initiatives. The programme was successfully completed with enthusiastic participation from the students and faculty.








Total 10,000 seed balls prepared by II Bot, IIMicro, IIBio, IIBSc COMP A&B Sections

## PRESS REPORT

సంబంధిత గుర్తింపు పత్రాలను బీఎల్‌వోలకు ఇచ్చి ఓటును పరిశీలించుకోవాలని సూచించారు.

# విత్తన బంతులు.. విరివిగా మొక్కలు

◆ 'వన్ ఎర్త్.. వన్ లైఫ్' ఆధ్వర్యంలో తయారీ

◆ ప్రక్రియలో భాగస్వాములైన విద్యార్థినులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వివిధ కారణాలతో వృక్షాలను నరికేస్తున్నారు. కొత్తగా నాటడం లేదు. ఫలితంగా ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఎల్‌నినో వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు పెంచడమే ఆయా సమస్యలకు పరిష్కారం. అందుకే మొక్కలు పెంచేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ కొన్నేళ్లుగా కృషి చేస్తోంది. అందులో విద్యార్థినులు భాగస్వాములయ్యారు.



బంతులు అరబెడుతున్న విద్యార్థినులు

### వృక్ష సంపద పెరిగేలా..

పచ్చదనం పెంపునకు నగరానికి చెందిన వన్ ఎర్త్.. వన్ లైఫ్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చింది. ఏటా వర్షాలు కురిసే సమయంలో విత్తన బంతులు తయారు చేయించి అడవులు, కొండలు, ఖాళీ ప్రాంతాల్లో వేయిస్తారు. కొన్నేళ్లుగా ఆ సంస్థ చేపడుతున్న ప్రక్రియలో భాగస్వాములయ్యేందుకు ఈ ఏడాది సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు ముందుకు వచ్చారు. ఎనిమిది వేల విత్తన బంతులు తయారు చేసి సంస్థకు అప్పగించినట్లు వృక్ష శాస్త్ర విభాగాధిపతి టి.సలోమి తెలిపారు.

★ గానుగ, వేప, కుంకుడు విత్తనాలు సేకరించారు. ఎర్ర మట్టిని జల్లెడ పట్టిన తర్వాత అందులో ఆవు పేడ, కొబ్బరి ఎరువు కలిపారు. దానిని పది రోజులు మురగబెట్టారు. మట్టి ముద్దలు విరిగి పోకుండా స్టార్చ్, బెల్లం ద్రావణాలు కలిపారు. అందులో విత్తనాలు కలిపి బంతులుగా తయారు చేసి ఎండబెట్టారు.

### ఆనందంగా ఉంది



వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థ కొన్నేళ్లుగా విత్తన బంతులు కొండ ప్రాంతాల్లో వేయిస్తోంది. ప్రస్తుతం వాటిని తయారు చేసే బాధ్యత మాకు అప్పగించారు. అందరం కొంత సమయం కేటాయించి తయారు చేశాం. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. **- ఎ.తిలోత్తమ**

### పోషకాలతో పెరుగుతాయి



అటవీ ప్రాంతంలో మొక్కలు పెంచాలంటే కష్టం. సహజ సిద్ధంగానే పెరగాలి. ప్రస్తుతం అలాంటి అవకాశం తక్కువగా ఉన్న నేపథ్యంలో సారవంతమైన మట్టిలో ఆవు పేడ, ఇతర పోషకాలను కలిపాం. ఇలా చేయడం వల్ల వర్షం కురిస్తే మొక్కలు ఏపుగా పెరుగుతాయి. **- పి.సానియా**

### అందరి బాధ్యత



మొక్కలు పెంచడం, సంరక్షణ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల బాధ్యతే కాదు. ప్రజలందరూ భాగస్వాములైతేనే రాష్ట్రం పచ్చగా మారుతుంది. వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా ఉంటాయి. మొక్కల పెంపకంతో ప్రస్తుత సమస్యలను అధిగమించవచ్చు. **- ఎస్.పావని**

Date : 19/08/2026 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 03